ప్రజాశక్తి




బుధవారం 12 జూన్ 2024 | 8 పేజీలు | తిరుపతి

నేడు 'చంద్రా'భిషేకం..!

- నాలుగోసారి ప్రమాణస్వీకారం
- చంద్రబాబు రాజకీయ ప్రస్థానం
- నారావారిపల్లి- ఢిల్లీ వరకూ
- నేడు కుటుంబసమేతంగా తిరుమలకు

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన నారా చంద్రబాబునాయుడు నారావారిపల్లి నుంచి ఢిల్లీ వరకూ రాజకీయ ప్రస్థానం సాగించారు. 28ఏళ్ల వయస్సులోనే మంత్రిగా అసెంబ్లీలో అడుగుపెట్టిన నారా చంద్రబాబునాయుడు మూడుసార్లు ప్రమాణస్వీకారం చేసి, నాలుగోసారి నేడు బుధవారం చేయనున్నారు. 1995, 1999లలో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేశారు. ఆ తరువాత 2014లో నవ్యాంధ్రకు తొలి ముఖ్యమంత్రిగా చేశారు. 2024 ఎన్నికల్లో అత్యధిక సీట్లు సాధించి ఎన్డీఎ కూటమి సిఎం అభ్యర్థిగా బుధవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. 15ఏళ్ల పాటు ప్రతిపక్ష నేతగానూ ఉన్నారు. కేంద్రంలోని యునైటెడ్ ఫ్రంట్ ప్రభుత్వానికి



కీలకంగా ఉన్నారు. 1996లో అప్పటి ఎన్డీఎ కూటమికి కన్వీనర్‌గా ఉంటూ అప్పటి ప్రధాని వాజ్‌పేయికి ప్రధాన సలహాదారుగానూ ఉన్నారు. ఈసారి ఎన్డీఎ తరపున కీలకంగా వ్యవహరించనున్నారు.

సామాన్య రైతు కుటుంబంలో జన్మించి..

చంద్రగిరి మండలం నారావారిపల్లిలో ఓ సామాన్య

4లో

అమరనాథ్‌రెడ్డికే ఛాన్స్

తొలి మంత్రివర్గంలో ఖరారైనట్లే / ఎంఎల్‌సి కోటాలో కంచర్ల శ్రీకాంత్‌కూ..

ప్రజాశక్తి - తిరుపతి బ్యూరో

రాష్ట్ర ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబునాయుడు అమరావతిలో బుధవారం ఉదయం 11.30 గంటలకు ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ముఖ్యమంత్రితో పాటు 25 మంది మంత్రులను ప్రకటించనున్నారు. టిడిపి, జనసేన, బిజెపి కూటమిలో 164 స్థానాలు రావడంతో సంఖ్య రీత్యా 26మందికి పైగా ఇవ్వరాదు. మేజిక్ ఫిగర్ మేరకు ముఖ్యమంత్రి సహా 26 మందికే మంత్రివర్గ విస్తరణలో చోటు లభించనుంది. టిడిపి తరపున చాలామంది సీనియర్లు గతంలో మంత్రులుగా ఉన్నవారూ ఉన్నారు. గతంలో ఉన్న ఉమ్మడి 13 జిల్లాల వారికే తొలివిడత మంత్రి పదవులు ఇవ్వాలని టిడిపి అధినేత నిర్ణయించినట్లు తెలుస్తోంది. ఈ లెక్కన జనసేనకు 5, బిజెపికి రెండు, మిగిలినవి టిడిపి వారిని ప్రకటించనున్నారు. ఈనేపథ్యంలో పలమనేరు ఎంఎల్‌ఎ ఎన్.అమరనాథరెడ్డికి చోటు లభించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. లోకేష్





జరిపినయువగళం పాదయాత్రలో రాయలసీమవ్యాప్తంగా వెనకంటే ఉండి విజయవంతం అయ్యేలా అమరనాథరెడ్డి కృషి చేశారు. పైగా సీనియర్‌గానూ ఉన్నారు. గతంలో మంత్రిగా చేసిన అనుభవం ఉంది. ఈ నేపథ్యంలో ఆయనకే ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. అలాగే కుప్పం ఇన్‌ఛార్జిగా ఉన్న ప్రకాశం, చిత్తూరు, నెల్లూరు జిల్లాల నుంచి ఎంఎల్‌సి గెలుపొందిన కంచర్ల శ్రీకాంత్‌కూ ఎంఎల్‌సి కోటాలో మంత్రి పదవి వచ్చే అవకాశం లేకపోలేదు.

చినుకు పడితే చిత్తడే

రహదారులన్నీ జలమయం

ప్రజాశక్తి - బిఎన్ కండ్రిగ, ఏర్పేడు

వర్షాకాలం మొదలయ్యింది. ఉక్కబోత పోయి వాతావరణం చల్లబడిందన్న ఆనందం ఓ వైపుంటే, మరోవైపు చినుకుపడితే చాలు రహదారులన్నీ జలమయమై పాదచారులకు ఇబ్బందులు తెచ్చి పెడుతున్నాయి. సూళ్లూరుపేటకు వెళ్లే రహదారి ప్రమాదాలకు నిలయంగా మారింది. పెరిటపాడు గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతలమయమయ్యింది. ఉన్నపళంగా బ్రేకులు వేయడంతో వెనకనుంచి వచ్చే వాహనాలు ఢీకొనడంతో ప్రమాదాలు తప్పడం లేదు. దీంతో గమ్యం చేరాలంటే ప్రయాణికులు భయపడుతున్నారు. గుంతలు కూడా సామాన్యంగా లేవు. మోకాళ్ల లోతు గుంతలు. దీందో ప్రయాణికులకు రోడ్డుపై గుంత ఎక్కడుందో తెలియక అష్టకష్టాలు పడి వెళ్లాల్సి వస్తోంది. ఈ మార్గంలో శ్రీసిటీ పరిశ్రమలు ఉండడంతో వాహనాలు తరచూ వచ్చి వెళుతుంటాయి. కార్మికుల సంఖ్య పెరిగింది. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మోకాళ్లలోతు గుంతలతో వాహనదారుల బాధలు వర్ణనాతీతం. పరిమితికి మించిన లోడ్‌తో వాహనాలు వెళుతుండడంతో రోడ్డు ఎక్కడుందో తెలియని పరిస్థితి. రెండేళ్ల క్రితం ఉమ్మడి జిల్లాగా ఉన్నపుడే సూళ్లూరుపేట నుంచి బుచ్చినాయుడు కండ్రిగ వరకూ కోట్ల రూపాయలు విస్తరణకు మంజూరయ్యాయి. అయితే సదరు కాంట్రాక్టర్ కొంత దూరం పనులు చేపట్టి, పెరిటిపాడు నుంచి బిఎన్ కండ్రిగ వరకూ పనులను అర్ధాంతరంగా నిలిపేశారు. దీంతో ఉద్యోగులు, కార్మికులకు ఇబ్బందులు తప్పడం లేదు. రోడ్డుకు ఇరువైపులా ముళ్లపొదలు పెరిగి మలుపుల వద్ద ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. కనీసం మలుపుల వద్ద సూచిక బోర్డులు సైతం


బిఎన్ కండ్రిగలో..

లేనేలేవు. దీంతో వాహనదారులకు ఈ రహదారి నరకప్రాయంగా కనిపిస్తోంది. ఇటీవలే సిసిఎల్ కంపెనీకి ఉన్నతాధికారులు వచ్చారు. 13 కిలోమీటర్ల రోడ్డు బాగు చేయకపోయినా పట్టించుకోలేదని వాహనదారులు ప్రశ్నిస్తున్నారు. మూడు రోజుల క్రితం ద్విచక్రవాహనంపై సూళ్లూరుపేటకు వెళుతున్న వ్యక్తి సాధనవారిపాళ్యం మలుపు వద్ద బస్సు ఢీకొనడంతో వాహన చోదకుడు ప్రమాదానికి గురయ్యాడు. ఎన్ని ప్రమాదాలు జరిగినా ఉన్నతాధికారులు మాత్రం చోద్యం చూడటమే వారి వంతయ్యింది.

జలపాతంలా సిమెంట్ రోడ్డు

ఏర్పేడు మండలం చిందేపల్లి గ్రామ పంచాయతీలో సిమెంట్ రోడ్డు చిన్నపాటి వర్షానికి జలపాతంగా మారుతున్నాయి. అప్పటి టిడిపి, కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ సిసి రోడ్లను నిర్మించారు. అయితే గత పాలనలో ఎటువంటి రోడ్ల నిర్మాణం చేయక చిన్నపాటి వర్షానికి సిసి రోడ్లు నీట మునిగి చెరువులను తలపిస్తున్నాయి. దెబ్బతిన్న రోడ్డు క్రమపద్ధతిలో లేకపోవడంతో పైనుంచి దిగువకు వర్షపునీరు ప్రవహించడం లేదు.ప్రధాన మార్గం పక్కన సైడ్ కాల్వలూ నిర్మించక పోవడమూ సమస్యకు కారణంగా తెలుస్తోంది. వర్షపు నీరు నిల్వ ఉండడంతో అంగన్‌వాడీ కేంద్రానికి వెళ్లే చిన్నారులు, గర్భిణులు, రోడ్డుపై వెళ్లే వృద్ధులు, ఎంపిపి స్కూలుకు వెళ్లే పిల్లలు కాలుజారి పడిపోతున్నారు. ఈ సమస్య పంచాయతీలోని అనేక గ్రామాల్లో ఇలాగే ఉంది. దోమలు వృద్ధిచెంది జ్వరాలు ప్రబలుతున్నాయని, అధికారులు స్పందించి రహదారుల మరమ్మతు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.


ఏర్పేడులో..

శ్రీవారి దర్శనానికి 12గంటలు

ప్రజాశక్తి -తిరుమల

వేసవి సెలవులు ముగియనుండడంతో తిరుమలలో భక్తుల రద్దీ పెరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వస్తున్న భక్తులతో కొండపై ఉన్న 31 కంపార్టుమెంట్లు నిండిపోయాయి. స్వామివారిని 78,064 మంది భక్తులు దర్శించుకోగా 33,869 మంది తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీకి రూ. 3.70కోట్ల ఆదాయం వచ్చిందని టీటీడీ అధికారులు వివరించారు. తిరుమలలోని నాదనీరాజనం వేదికపై మంగళవారం 11వ విడత అయోధ్యకాండ అఖండ పారాయణం భక్తులను భక్తిసాగరంలో ముంచెత్తింది. ధర్మగిరి వేద పాఠశాల పండితులు డాక్టర్ రామానుజాచార్యులు, అనంత గోపాలకృష్ణ, డాక్టర్ మారుతి శ్లోక పారాయణం చేశారు.


ముత్యాల హారాన్ని వితరణ చేస్తున్న ప్రవాసాంధ్ర దంపతులు

అమ్మవారికి ముత్యాల హారాలు వితరణ

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి:

ముక్కంటి సమేత జ్ఞాన ప్రసూనాంబ దేవికి బూస్టర్ అమెరికా దేశానికి చెందిన ప్రవాస ఆంధ్రులు ఐకా రవి, గాయత్రి దంపతులు మంగళవారం ముత్యాలతో కూడిన చీర, కిరీటం కవచం, వడ్డానం, హస్తం, పాదాలను వితరణ చేశారు. వీటిని చంద్రశేఖర స్వామి దంపతులు చేతుల శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు కు అందించారు.


బొజ్జల సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న టిడిపి నాయకులు

బొజ్జల సుధీర్ రెడ్డికి సన్మానం

ప్రజాశక్తి- ఏర్పేడు :

కాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డిని ఏర్పేడు మండలం టిడిపి క్లస్టర్ ఇన్‌ఛార్జి పేరం నాగరాజు నాయుడు ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించారు. శ్రీవారి శేష వస్త్రంతో సన్మానించి శ్రీవారి ప్రసాదాలు అందిం చారు. అమరావతిలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా అమరావతి లో బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి శు భాకాంక్షలు తెలిపి వారు సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుడిమల్లం ఆలయ మాజీ ట్రస్ట్ ఛైర్మన్ బత్తల గిరిబాబు నాయుడు, మడిబాక మాజీ సర్పంచ్ రాయపనేని రవి నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

'బాడీ బిల్డింగ్'ను అభివృద్ధి చేస్తా : ప్రవీణ్

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ బాడీ బిల్డింగ్ క్రీడను అభివృద్ధి చేస్తానని గోల్డెన్ ఇండియన్ బాడీ బిల్డింగ్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ వై ప్రవీణ్ కుమార్ తెలిపారు. బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ కార్యాలయాన్ని మంగళవారం ఆయన సందర్శించారు. ఆయనకు బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ వారు ఘనంగా స్వాగతం పలికి, కేక్ కటింగ్ చేసి, సన్మానించారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ భవిష్యత్తులో పాలకొల్లు, .కావలి లో రాష్ట్రస్థాయి బాడీ బిల్డింగ్ పోటీలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని, ఈ సంవత్సరం ఒక క్రీడా పోటీల క్యాలెండర్ నీ త్వరలో తయారు చేయాలని రాష్ట్ర అసోసియేషన్‌కి సూచించారు. వచ్చే నెల నుండి ప్రతి జిల్లాలో సందర్శించి ఆ జిల్లా బాడీ బిల్డింగ్



అసోసియేషన్ల అభివృద్ధికి తోడ్పడతానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాడీ బిల్డింగ్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ ఈ .వై కుమార్, ప్రధాన కార్యదర్శి ఎస్. యునుస్ భాష, ఈ.సీ మెంబర్లు ఉదయ్. రమణ. రాజా పాండే, సీనియర్ బాడీబిల్డర్లు పాల్గొన్నారు.

ఉదయం 8.30కే బక్రీద్ నమాజ్

ఈద్గా కమిటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా వెల్లడి

ప్రజాశక్తి తిరుపతి టౌన్

ఈ నెల 17వ తేదీ బక్రీద్ పండుగను ముస్లింలు జరుపుకోవాలని, ఉదయం 8:30 గంటలకే ఎస్ వి మైదానంలో బక్రీద్ నమాజు ప్రారంభమవుతుందని తిరుపతి కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా వెల్లడించారు. మంగళవారం పెద్దకాపు వీధిలోని ఈద్గా కమిటీ అధ్యక్షులు మహబూబ్ బాషా ఆధ్వర్యంలో ముత్తవల్లీలతో సమావేశం నిర్వహించారు. నమాజ్ చేసుకోడానికి ఎటువంటి అంతరాయం లేకుండా ట్రాఫిక్‌ను మళ్లించాలని, కార్పొరేషన్ వారు షామియానాలు వేయించాలని, తాగునీటి వసతి కల్పించాలని కోరారు. విలేకరుల సమావేశంలో తౌఫిక్ మసీద్ మోతపల్లి అబ్దుల్ పాల్గొన్నారు.

మద్యం మత్తులో యువకుని హత్య



ప్రజాశక్తి -తిరుపతి సిటీ

మద్యం మత్తులో స్నేహితులే ఓ యువకుని హత్య చేసిన ఘటన మంగళవారం వెలుగు చూసింది. ఈ ఘటన తిరుచానూరు పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు... కరకంబాడి వద్ద నివాసం ఉంటున్న అమర్నాథ్ (30) మేస్త్రీ పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. సోమవారం ముగ్గురు స్నేహితులతో కలిసి మద్యం సేవించాడు. స్నేహితులు మతుడి ఫోన్ తీసుకోవడంతో భార్యతో వెళ్లి స్నేహితులను నిలదీశారు. దీంతో కోపోద్రిక్తులైన స్నేహితులు అమర్నాథ్‌తో గొడవపడి గొంతు మీద కాలేసి హత్య చేసినట్లు భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, మతదేహాన్ని పరిశీలించి పోస్టుమార్టం నిమిత్తం రుయాకు తరలించారు. యర్రావారిపాలెంకు చెందిన అమర్నాథ్‌కు ఇదివరకే వివాహమయ్యింది. ఇద్దరు పిల్లలు. మొదటి భార్యను వదిలేసి, వేరే మహిళతో ఉంటున్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు తిరుచానూరు సీఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. హత్యకు గల కారణాలు విచారణలో తేలాల్సి ఉంది.

దుర్గమ్మ సేవలో బొజ్జల సుధీర్‌రెడ్డి

ప్రజాశక్తి-శ్రీకాళహస్తి



శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మంగళవారం విజయవాడ కనకదుర్గమ్మను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు ఆలయ అధికారులు సాంప్రదాయ స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. దుర్గమును దర్శించుకున్న అనంతరం సుధీర్ రెడ్డికి ఆలయ వేద పండితులు ఆశీర్వచనాలతో పాటు దుర్గమ్మ తీర్థప్రసాదాలను, జ్ఞాపికను అందజేశారు. ఈనెల 12న రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి హాజరైన సుధీర్ రెడ్డి ఆ సందర్భంగా వెళ్లి దుర్గమ్మను దర్శించుకున్నారు. సుధీర్ రెడ్డితో పాటు రాజమండ్రి శాసనసభ్యులు ఆదిరెడ్డి వాసు ఉన్నారు. ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమానికి వెళ్లినవారిలో శోభన్‌బాబు నాయుడు, కాసరం రమేష్, వజ్రం కిషోర్ తదితరులు ఉన్నారు.

పారిశుధ్యంపై దృష్టి సారించాలి: బొజ్జల సుధీర్ రెడ్డి



పారిశుధ్య పనులు చేపట్టిన పంచాయతీ కార్మికులు

ప్రజాశక్తి- రేణిగుంట: రేణిగుంట పంచాయతీలో మంగళవారం అభివృద్ధికి సంబంధించి పంచా యతీ పరిశుభ్రత, కాలువలో పూడికతీతపై యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టారు. ఈ సందర్భంగా శ్రీకాళహస్తి నియోజక వర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడు తూ రేణిగుంట పంచాయతీ పరిధిలోని జ్యోతి నగర అన్నయ్ నగర్ సిబిఐడి కాలనీ ప్రాంతాలలో గడిచిన కొన్ని రోజులుగా పారిశుధ్యంతో కలుషితమైన ప్రాంతాలు, పంచాయతీ కార్మికుల చేత శుభ్రపరిస్తూ పంచాయతీని అభివృద్ధి పథంలో తీసుకెళ్లేందుకు శ్రీకారం చుడుతున్నారు. దీంతో పాటుగా పంచాయతీ పరిధిలో ప్రజలు ఎవరికీ తాగునీటి సమస్య లేకుండా చేసే విధంగా శ్రీకారం చేపడుతామన్నారు. అంతేకా కుండా రాబోయే రోజుల్లో పంచాయతీని మరింత అభివృద్ధి పథంలో తీసుకెళ్లేం దుకు ప్రత్యేక ప్రణాళికలు రూపొం దించ నున్నారని రేణిగుంట సమస్యలను నాయకులు తెలిపారు.

విష జ్వరాలపై అవగాహన

ప్రజాశక్తి-బుచ్చినాయుడు కండ్రిగ: దోమకాటు ద్వారా వ్యాపించే మలేరియా, డెంగీ, చికెన్ గున్యా, మెదడు వాపు వ్యాధి, బోధకాలు వ్యాధి నివారణపై ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధి కారి డాక్టర్ దివాకర్, ఆరోగ్య అధికారి వెంకటేశులు అవగాహన కల్పించారు. మంగళవారం ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆరోగ్యాధికారి మాట్లాడుతూ ఇంట్లో ఉపయోగించే నీటిని ప్రతి శుక్రవారం శుభ్రం చేసి మళ్లీ పట్టుకోవాలని, ఇంటి చుట్టూ శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ కప్పులు, టెంకాయ చిప్పలు, పనికిరాని రోళ్లు, కుండలు వాటిని ఇంటికి దూరంగా పడవేయాలని పేర్కొ న్నారు. ఇంటి చుట్టూ నీరు నిల్వ లేకుండా చూసుకో వాలన్నారు. ఇంట్లో వేపాకు పొగ వేసుకోవడం ద్వారా దోమలను నివారించ వచ్చాన్నారు. దోమ తెరలు వాడడం దోమ కాటు నుండి రక్షించుకోవచ్చని తెలిపారు. ఈనంతరం అందరి వద్ద ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశ వర్కర్లు, సూపరువైజర్లు పా ల్గొన్నారు.

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: నారాయణవనం మండల కేంద్రంలోని ఆరోగ్యశాఖ డాక్టర్ దర్శిత్ రాజ్ మంగళవారం వర్షాలు కురుస్తున్నందున సీజనల్ వ్యాధులు ప్రవహించే అవకాశం వుందని, ప్రజలందరూ అప్రమంతంగా ఉండాలని జ్వరాలు, విరోచనాలు ప్రబలే ప్రమాదం ఉన్నందున తాగునీరు , వాడుకునే నీరు శుభ్రంగాను, కాచి వాడుకోవడం మంచిదని, చేతులు సబ్బుతో శుభ్రంగా కడుక్కోవాలని, ఇంటి చుట్టు పక్కల నీటి నిల్వాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. బయట ఆహార పదార్థాలు తినకపోవడం మంచిదన్నారు. గ్రామంలోని ఆశ అందరూ ప్రతిరోజూ గ్రామంలో ఫీవర్, డయేరియా సర్వే చేస్తున్నారని, వారికి సహకరించి ఏ ఆరోగ్య సమస్యలు ఉన్నా తెలపాలని కోరారు.



ప్రతిజ్ఞ చేయిస్తున్న బుచ్చినాయుడు కండ్రిగ వైద్యాధికారి డాక్టర్ దివాకర్

అలరించిన కోలాటాల ప్రదర్శన

ప్రజాశక్తి - పిచ్చాటూరు: పిచ్చాటూరు మండలం రాజానగరంలో నూతనంగా నిర్మించిన వినాయకులు, బాలాంబిక, పాల మునీశ్వరులు, ఉగ్రరూప మునీశ్వరుల ఆలయంలో రెండవ రోజు మహా కుంభాభి షేకం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కోలాటాల ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు ఉదయ్ కృష్ణ , గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



అలరిస్తున్న కోలాటాల ప్రదర్శన




ఆలయ పరిసరాలను శుద్ధి చేస్తున్న అధికారులు, అర్చకులు

ఘనంగా కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం ఘనంగా నిర్వహించారు. ఆలయంలో ఈ నెల 17 వ తేదీ నుండి 25వ తేదీ వరకు వార్షిక బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల ముందు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా మంగళవారం తెల్లవారు జామున సుప్రభాతంతో స్వామిని మేల్కొలిపి తోమాల సేవ, కొలువు, పంచాంగ శ్రవణం నిర్వహించారు. ఉదయం 8 గంటల నుండి 10.30 గంటల వరకు కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆలయ ప్రాంగణం, గోడలు, పైకప్పు, పూజా సామగ్రి తదితర వస్తువులను నీటితో శుద్ధి చేసిన అనంతరం నామకోపు, శ్రీచూర్ణం, కస్తూరి పసుపు, పచ్చాకు, గడ్డ కర్పూరం, గంధం పొడి, కుంకుమ, కిచీలీగడ్డ తదితర సుగంధ ద్రవ్యాలు కలగలిపిన పవిత్ర జలాన్ని ఆలయం అంతటా ప్రోక్షణం చేశారు. అనంతరం భక్తులను ఉదయం 11 గంటల నుండి సర్వదర్శనానికి అనుమతించారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో గోవిందరాజన్, ప్రధాన అర్చకులు సూర్య కుమార్ ఆచార్యులు, సూపరింటెండెంట్ వాణి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ శివ, అర్చకులు పాల్గొన్నారు.

హంస అసోసియేషన్ ఎన్నిక

ప్రజాశక్తి - సత్యవేడు: ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య పరిపాలన వైద్య సేవ అసోసియేషన్ సత్యవేడు తాలూకా యూనిట్ అధ్యక్షులుగా ఎన్ సుబ్రహ్మణ్యం ఎన్నికయ్యారు. స్థానిక ప్రభుత్వ కమ్యూనిటీ వైద్యశాల ప్రాంగణంలో ఏపీ హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు రాజా ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. హంస జిల్లా ఉపాధ్యక్షులు ఇమ్రాన్ ఎన్నికల అధికారిగా, ఉపాధ్యక్షులు గీతారాణి సహాయ ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ నేపథ్యంలో దాసుకుప్పం పిహెచ్‌సిలో ఎంపిహెచ్‌ఈఓగా పనిచేస్తున్న సుబ్రహ్మణ్యం హంస సత్యవేడు తాలూకా యూనిట్ అధ్యక్షుడుగా, చిన్నపాండూరు, నాగలాపురం పిహెచ్‌సి ఎంపిహెచ్‌ఎలుగా పనిచేస్తున్న శాంతి, కుమారి ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. సెక్రటరీగా వరదయ్యపాలెం పిహెచ్‌సి హెల్త్ అసిస్టెంట్ గవాస్కర్, ట్రెజరర్‌గా సత్యవేడు సిహెచ్‌సి సీనియర్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ప్రచార కార్యదర్శిగా వరదయ్యపాలెం పిహెచ్‌సి ల్యాబ్ టెక్నీషియన్ సెబాస్టియన్, మహిళా సెక్రటరీగా సచివాలయ ఏఎన్ఎం సహాయమేరి, కార్యనిర్వాహక కార్యదర్శిగా ఏఎన్ఎం శ్రీదేవి ఎన్నికయ్యారు. జాయింట్ సెక్రటరీలుగా ఏఎన్ఎంలు కె సుమతి, ఎమ్ భార్గవి, డి రోస్లిన్లను ఎన్నుకున్నారు. ఎగ్జి క్యూటివ్ సభ్యులుగా వెంకటరమణ, ఏఎన్ఎం రేణుక, ఎంపిహెచ్‌ఎలు ఇంద్రా ణి, యమున, షణ్ముగనాథ్, కామేశ్వరి తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా హంస ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షుడు రాజా మాట్లాడుతూ హంస అసోసియేషన్ బలోపేతానికి వైద్య ఆరోగ్య సిబ్బంది అందరూ సమిష్టిగా కృషి చేయాలన్నారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను, వారి డిమాండ్లను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాల్సిన బాధ్యత అసోసియేషన్‌పై ఉందన్నారు. ఆస్పత్రికి వచ్చే రోగులకు మెరుగైన సేవలను అందించాలన్నారు. అనంతరం హంస సత్యవేడు తాలూకా యూనిట్ అసోసియేషన్ కార్య సభ్యులను జిల్లా అధ్యక్షులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య ఉద్యోగులు, జిల్లా అధ్యక్షుడు రాజా, సెక్రటరీ టాటాబాయ్‌లను నూతన కార్యవర్గ సభ్యులు పలువురు పూల మాలవేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి డి.భాస్కర్, కార్యనిర్వాహక కార్యదర్శి గిరిశ్రీనివాస్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



ఏపీ హంస అసోసియేషన్ నాయకులను సన్మానిస్తున్న కార్యవర్గ సభ్యులు

వైభవంగా గంగ జాతర

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : వడమాలపేట మండలంలోని శ్రీబొమ్మరాజు పురంలో జాతర సందర్భంగా సర్పంచ్ మణి రాజు ఆధ్వర్యంలో నడివీధి గంగమ్మకు వేకువ జాము నుంచి డప్పు వాయిద్యాల నడుమ మహిళలు అంబళ్లు నైవేద్యంగా సమర్పించారు. మంగళవారం మూడవ రోజు సాయంత్రం స్థానిక జిల్లా ఉన్నత పాఠశాలలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన అమ్మవారికి పొంగళ్లతో నైవేద్యం సమర్పించి, మంగళ హారతులు చేపట్టారు. అనంతరం నడివీధి గంగమ్మ తల్లికి అంగరంగ వైభవంగా ప్రత్యేక పుష్పాలంకరణతో అమ్మవారిని ఆలయ కమిటీ సభ్యులు ఊరేగించారు.



విద్యుత్ కాంతులతో ప్రకాశిస్తున్న చంద్రగిరి మండల తహశీల్దారు కార్యాలయం

ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ కాంతులు

ప్రజాశక్తి రామచంద్రాపురం: రాష్ట్రంలో నూతన ప్రభుత్వం కొలువు తీరుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రిగా నాలుగవసారి నారా చంద్రబాబు నాయుడు బుధవారం విజయవాడలో ప్రమాణ స్వీకారం సందర్భంగా మండలంలోని ప్రభుత్వ కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. మండలంలోని తహశీల్దార్, ఎంపీడీవో, వెలుగు కార్యాలయాలకు విద్యుత్ దీపాలంకరణ చేయడంతో కార్యాలయాలు కళకళ లాడుత ున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా చంద్రగిరి నియోజక వర్గంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల వద్ద విద్యుత్ దీపాలంకరణ చేసి నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసే సమయానికి కార్యాలయంలో ఉద్యోగులందరూ నూతన ప్రభుత్వంలో నూతన వరువడిని సృష్టించి ప్రజలకు జవాబుదారీ తనంతో కూడిన, నిస్వార్థంగా సేవలు అందించి రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా కృషి చేయడానికి ముందుకొస్తున్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అభివృద్ధి సంక్షేమం ముందుకు సాగుతుందని ప్రభుత్వ ఉద్యోగులు ఆనందంతో సంబరాలు చేసుకున్నారు.

ఘనంగా ద్రౌపది ధర్మరాజుల ఆలయ బ్రహ్మోత్సవాలు

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్ : ఏర్పేడు మండలంలోని పాత వీరాపురంలో శ్రీ ద్రౌపది ధర్మరాజుల ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం భీముని బకాసుర వధ ఘట్టం వైభవంగా నిర్వహించారు. గ్రామస్తులు ఈ ఘట్టాన్ని తిలకించారు.



నారా లోకేష్‌ను కలిసిన పులివర్తి నాని

మాట నిలబెట్టుకుంటా..


- చంద్రగిరి అభివృద్ధికి సహకరిస్తా..
- టిడిపి ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

ప్రజాశక్తి -రామచంద్రాపురం (తిరుపతి రూరల్): టిడిపి శాసనసభాపక్ష నాయకుడిగా నారా చంద్రబాబు నాయుడు ఎన్నిక కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. ఈ సందర్భంగా విజయవాడలో నిర్వహించిన టి.డి.ఎల్.పి సమావేశానికి తిరుపతి జిల్లా, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా టీడీపీ ప్రధాన కార్యదర్శి, మంగళగిరి ఎమ్మెల్యే నారా లోకేష్ ను మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన ఆత్మీయంగా పలకరించి చంద్రగిరి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన మాటకు కట్టుబడి ఉన్నట్లు లోకేష్ తెలిపారని పులివర్తి నాని చెప్పారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని నారా లోకేష్ సూచించినట్లు తెలిపారు.





చంద్రబాబు పెళ్లినాటి ఫొటోలు



వైఎస్ రాజశేఖర్‌రెడ్డితో..

నేడు 'చంద్రా'భిషేకం..!

(మొదటి పేజీ తరువాయి)

రైతు నారా ఖర్జూరనాయుడు, అమ్మణ్ణమ్మ దంపతులకు మొదటి సంతానం నారా చంద్రబాబునాయుడు. 1950, ఏప్రిల్ 20న జన్మించారు. తమ్ముడు నారా రామ్మూర్తినాయుడు చంద్రగిరి ఎంఎల్‌ఎగా 1994లో ఉన్నారు. ఓ చెల్లిని తన ఊరికి పక్కనే ఉన్న కందులవారిపల్లిలో సొంత బావ కనుమూరి చంద్రబాబునాయుడుకు ఇచ్చారు. ఆ తరువాత మరో చెల్లెల్ని కృష్ణా జిల్లా శ్రీనివాస చౌదరికి ఇచ్చారు. నారావారిపల్లిలో స్కూలు లేకపోవడంతో పక్కనే ఉన్న శేషాపురంలో ప్రాథమిక విద్య అభ్యసించారు. 6-9 వరకూ చంద్రగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర హైస్కూల్లో ఉన్నారు. 10 నుంచి తిరుపతి ఎస్వీ హైస్కూల్లో విద్యాభ్యాసం చేశారు. ఎస్వీ ఆర్ట్స్ కాలేజీ, ఎస్వీ యూనివర్సిటీల్లో డిగ్రీ, పీజీ పూర్తి చేశారు. ఎంఎ ఎకనామిక్స్ చదివిన చంద్రబాబునాయుడు స్టూడెంట్ యూనియన్‌కు లీడర్‌గా ఉన్నారు. 1972లో యువజన కాంగ్రెస్ లీడర్‌గా ఉంటూ రాజకీయ అరంగేట్రం చేశారు. అప్పట్లో ఢిల్లీలో జరిగిన ఎన్‌ఎస్‌యుఐలో ఓ సెమినార్‌లో కీలకంగా ప్రసంగించడంతో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మెచ్చుకుని రాజకీయాల్లోకి ఆహ్వానించారు. 1978లో చంద్రగిరిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున పోటీచేసి విజయం సాధించారు. పిన్న వయస్సులోనే సినీ ఆటోగ్రఫీ మంత్రిగా, యువజన క్రీడా శాఖా మంత్రిగా కాంగ్రెస్ అవకాశం ఇచ్చింది. అప్పట్లోనే ఎన్టీఆర్ సినిమా రంగంలో ఉండడంతో ఎన్టీఆర్‌కు దగ్గరయ్యారు. 1981లో ఎన్టీఆర్ కూతురు భువనేశ్వరిని ఇచ్చి అల్లున్ని చేసుకున్నారు. అయితే 1983లో చంద్రగిరిలో కాంగ్రెస్ తరపునే పోటీ చేశారు. టిడిపి అభ్యర్థి మేడసాని వెంకట్రామనాయుడుతో తలపడి 21వేల ఓట్ల తేడాతో ఓటమిపాలయ్యారు. ఎన్టీఆర్ ప్రభంజనం వీచడంతో సొంత ఊరిని వదిలిపెట్టి 1984 ఉప ఎన్నికల్లో కుప్పం నుంచి పోటీచేసి టిడిపి అభ్యర్థిగా గెలుపొందారు. అప్పటి నుంచి కుప్పం కంచుకోటగా హవా కొనసాగుతూనే ఉంది. ఎనిమిదోసారి కుప్పం నుంచి పోటీచేసి తాజాగా 48వేల ఓట్ల మెజార్టీతో గెలుపొందారు.

బాబు అనుభవించిన కీలక పదవులు

1994లో టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో నారా చంద్రబాబునాయుడు కుప్పం నుంచి గెలిచి ఆర్థిక, రెవెన్యూ శాఖా మంత్రిగా పనిచేశారు. 1995లోనే ఎన్టీఆర్ లక్ష్మీపార్వతిని వివాహం చేసుకోవడంతో ఆ పార్టీలో సంక్షోభం నెలకొంది. 1996లో ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూల్చివేసి నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 1999లోనూ ముఖ్యమంత్రిగా ఉన్నారు. 1996లో ఎన్డీఎ కూటమికి కీలకంగా వ్యవహరించారు. 2003లో అలిపిరి బాంబుబ్లాస్ట్ ఘటన జరగడంతో ఏడాదికి ముందే ఎన్నికలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వెళ్లాయి. అప్పటినుంచే సార్వత్రిక, అసెంబ్లీ ఎన్నికలు ఒకేసారి జరుగుతూ వచ్చాయి. వైఎస్ఆర్, కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్యలు సిఎంలుగా ఉన్నపుడు ప్రతిపక్ష నేతగా ఉన్నారు. 2014లో నవ్యాంధ్రకు ముఖ్యమంత్రిగా మూడోసారి బాధ్యతలు చేపట్టారు. 2019లో 23 సీట్లతో సరిపెట్టుకున్న చంద్రబాబు ప్రతిపక్షంలో



జనసేనాని పవన్‌కల్యాణ్‌తో

ఐదేళ్ల పాటు ఉన్నారు. 2024 ఎన్నికల్లో బంపర్ మెజార్టీతో ఎన్డీయే కూటమి తాజాగా 164 సీట్లు సాధించి సిఎంగా బుధవారం ప్రమాణస్వీకారం చేయనున్నారు.

నేడు తిరుమలకు రాక

బుధవారం సాయంత్రం చంద్రబాబు నాయుడు కుటుంబ సమేతంగా భార్య భువనేశ్వరి, కొడుకు నారా లోకేష్, కోడలు బ్రహ్మిణి, మనవడు దేవాన్ష్, బావమరిది నందమూరి బాలకృష్ణ తదితరులు తిరుమల శ్రీవారిని దర్శించుకోనున్నారు. ప్రచారానికి ముందు, తరువాత, అరెస్టు అయ్యి విడుదల అయిన తరువాత నారా చంద్రబాబునాయుడు శ్రీవారిని దర్శించుకున్నారు. ప్రస్తుతం అత్యధిక మెజార్టీతో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన అనంతరం మరోసారి చంద్రబాబు కుటుంబ సమేతంగా బుధవారం తిరుమలకు వచ్చి ప్రత్యేక పూజలు చేయనున్నారు.

అభినయ్‌రెడ్డికి కూటమి చెక్..?

డిప్యూటీ మేయర్‌గా తప్పించే యత్నం



ప్రజాశక్తి - తిరుపతి టౌన్

తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ పదవినే కాకుండా, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్‌రెడ్డినీ ఆ పదవి నుంచి తప్పించడానికి కూటమి ముమ్మర ప్రయత్నాలు చేస్తోంది. భూమన అభినయ్‌రెడ్డి తండ్రి భూమన కరుణాకర్‌రెడ్డి సహకారంతో కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రతిపక్ష పార్టీల అభ్యర్థులు నామినేషన్ వేయకుండా అడ్డుకోవడమే గాకుండా, పోలీసులతో దౌర్జన్యాలు చేయించి బెదిరింపులకు గురిచేశారు. నామినేషన్ వేసిన వారిని ఉపసంహరించుకునే వరకూ దాడులకు పాల్పడ్డారు. 50 డివిజన్లలో 49 డివిజన్లకు ఎన్నికలు జరిగాయి. ఏడో డివిజన్ ఎన్నిక కోర్టులో ఉంది. ఏకపక్షంగా ఎన్నికలు జరగడంతో మేయర్‌గా డాక్టర్ శిరీష, డిప్యూటీ మేయర్లుగా భూమన అభినయ్‌రెడ్డి, ముద్రనారాయణలు ఏలుబడి చేశారు. పేరుకు ఇద్దరు డిప్యూటీ మేయర్లుగా ఉన్నా అభినయ్‌రెడ్డి ఆదేశాల మేరకే కార్పొరేషన్ పనులన్నీ జరిగేవన్నది బహిరంగ సత్యం. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఇళ్లకు కుళాయి, యుడిఎస్ కనెక్షన్లు ఇవ్వకపోవడమే గాకుండా ప్రతిపక్షాలపై ఉక్కుపాదం మోపారన్న అపవాదు మూటగట్టుకున్నారు. మాస్టర్‌ప్లాన్ రోడ్లకు సంబంధించి ప్రతిపక్ష పార్టీలను సంప్రదించకుండానే భూమన అభినయ్‌రెడ్డి సొంత నిర్ణయాలు తీసుకోవడం, భూములు కోల్పోయిన బాధితులకు న్యాయం చేయలేదన్న విమర్శలున్నాయి. టిడిఆర్ బాండ్లలో భారీ అవినీతి జరిగిందని స్వయంగా అప్పటి ప్రతిపక్షమైన టిడిపి భారీ విమర్శలు గుప్పించింది. తిరుపతి అభివృద్ధి పనులు సైతం కమీషన్లు ఇచ్చిన కార్పొరేటర్ల డివిజన్లలోనే చేశారని పనులు చేయని కార్పొరేటర్లు కినుక వహించారు. ప్రతి అభివృద్ధి పనిలోనూ పర్సంటేజీల పేరుతో ఇటు అధికారులు, అటు డిప్యూటీ మేయర్ అనుచరులు లంచాలు తీసుకునే పనులు చేశారన్న ఆరోపణలున్నాయి. ప్రతి పనికి 10శాతం తక్కువ కాకుండా కమీషన్ చెల్లించారని తెలుస్తోంది. చేసిన పనులు కూడా ఇష్టారాజ్యంగా, నాశిరకంగా ఉన్నాయని పనులు జరిగిన తీరును బట్టి అర్ధమవుతోంది. ఇందిరా ప్రియదర్శిని కూరగాయల మార్కెట్ గత ఐదేళ్లుగా భూమన అభినయ్‌రెడ్డి ఎవరి పేరు చెబితే వారికే టెండర్లు ఇవ్వడంతో విచ్చలవిడిగా పన్నుల వసూళ్లు ఇష్టారాజ్యమయ్యింది. తాజాగా కూటమి ప్రభుత్వం భారీ మెజార్టీతో గెలుపొందడం, తిరుపతిలో అత్యధిక మెజార్టీ దక్కించుకుని జనం జనసేనకు పట్టం కట్టిన నేపథ్యంలో తిరుపతి కార్పొరేషన్‌లో కూటమి జెండా ఎగురవేసే విధంగా తెరవెనుక పావులు కదులుతున్నాయి.

బిఆర్ అంబేద్కర్ విశ్వ విద్యాలయాన్ని తరలించొద్దు

ప్రజాశక్తి - సత్యవేడు

సత్యవేడు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు అనుబంధంగా ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయ స్టడీ సెంటర్‌ను తిరుపతి ఎస్వీ యూనివర్సిటీకి తరలించవద్దని డివైఎఫ్ఐ నాయకులు టి మురళి డిమాండ్ చేశారు. ఈ మేరకు కళాశాల ప్రిన్సిపల్ సురేష్ బాబుకు వినతిపత్రం సమర్పించారు. స్టడీసెంటర్‌ను తిరుపతి ఎస్వీ యూనివర్సిటీకి తరలించాలని డైరెక్టర్ ఎల్‌వికె రెడ్డి ఉత్తర్వులను జారీ చేశారు. నాయకులు టి.మురళి మాట్లాడుతూ వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఇంటర్ పూర్తి చేసుకుని ఉన్నతమైన చదువులు చదువుకోలేని వారికి ఈ స్టడీ సెంటర్ ఎంతో ఉపయోగపడుతోందన్నారు. వెనుకబడిన ప్రాంతంలో ఉన్న యూనివర్సిటీని తిరుపతికి తరలించడం అంటే పేద విద్యార్థులకు చదువును దూరం చేయడమేనని అన్నారు. ఈ స్టడీసెంటర్‌లో అధికంగా దళిత గిరిజనులే గత 38 ఏళ్లుగా చదువు కొనసాగిస్తున్నారు. 1986, సెప్టెంబర్ 15వ తేదీన అప్పటి ఎంఎల్ఎ దాస్ చొరవ వల్ల డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సార్వత్రిక స్టడీ సెంటర్ ఏర్పాటయ్యింది. ఇప్పటివరకూ దాదాపు ప్రతి ఏటా 150-160 మంది విద్యార్థులు డిగ్రీ పూర్తి చేసుకుని వెళుతున్నారని గణాంకాలే చెబుతున్నాయి. ఆర్థికంగా వెనుకబడి ఉద్యోగాలు చేసుకుంటూ ప్రైవేట్‌గా డిగ్రీ పట్టా పొంది ఉద్యోగోన్నతులు పొందేందుకు ఈ యూనివర్సిటీ ఎంతో ఉపయుక్తంగా ఉందని నిరుద్యోగులు వాపోతున్నారుర. స్టడీసెంటర్‌ను కొనసాగించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల ఆశలను తుంచివేయాలని ప్రయత్నిస్తే విద్యార్థి, ప్రజాసంఘాలతో పోరాడతామన్నారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆదేశాలు అందిన మాట వాస్తవమేనని, అయితే ఇంకా తరలించలేదని, పై అధికారులకు తెలియజేస్తామని తెలిపారు.





విద్యార్థుల తరపున వినతిపత్రం ఇస్తున్న నాయకులు



నాణ్యమైన విత్తన ఎంపిక ప్రధానం

ప్రజాశక్తి - క్యాంపస్

ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో పంటలకు సంబంధించిన విత్తనాన్ని ఎంపిక చేసుకోవడం ద్వారా ఆరోగ్యకరమైన పంటను దిగుబడి చేసుకోవచ్చని శాస్త్రవేత్త డాక్టర్ సి రమణ పేర్కొన్నారు. వ్యవసాయ పరిశోధన స్థానం పెరుమాళ్ళపల్లిలో మంగళవారం ఖరీఫ్ సీజన్ విత్తన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోదుక్కులు వ్యవసాయంలో యాంత్రికరణ ప్రాముఖ్యత గురించి రైతులకు వివరించారు. సబ్ సాయిలర్, ఇతర రకరకాల పనిముట్ల అవసరాలను గురించి ప్రత్యేకంగా వివరించారు. వ్యవసాయ పరిశోధన స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ పి. వాసంతి మాట్లాడుతూ పంటలో అధిక దిగుబడులు సాధించడానికి నాణ్యమైన విత్తన ఎంపిక ఎంతో ఆవశ్యకమని రైతులకు వివరించారు. వ్యవసాయ శాస్త్రవేత్తలు కెఆర్ ఠాగూర్, డాక్టర్ పిఎం. హేమలత, డాక్టర్ ఎం. శ్రీవల్లి దేవి, చిత్తూరు ఏరువాక కేంద్రం సమన్వయకర్త డాక్టర్ వై. రెడ్డి



రామ్, కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త శ్రీనివాసులు, కలికిరి కషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త జివిస్ పాండురంగ పాల్గొన్నారు.


టేపు అతుకులతో ఉన్న యాంటీ పోచింగ్ స్వ్కాడ్ జీపు


సీజ్ వాహనాల వద్ద మద్యం సీసాలు

ఆ 'నిధులు' ఏమయ్యాయి..?

అటవీశాఖలో 'గో'ల్‌మాల్? | వాహనాలకు ఉత్తుత్తి మరమ్మతు | యాంటీ పోచింగ్ విభాగం తీరు

ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

అది అటవీ శాఖలో కీలకమైన విభాగం. వన్యప్రాణుల రక్షణతో పాటుగా కలప వినియోగం, ఎర్రచందనం అక్రమరవాణాపై నిఘా ఉంచాల్సిన గురుతర భాధ్యత వారిది. అక్కడ అకింత భావంతో విధులు నిర్వహించాల్సిన వారు గత 'మే' మాసానికి కేటాయించబడిన నిధులు స్వాహ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై విధులు నిర్వర్తించే ఎఫ్‌ఆర్‌ఓ చెంచులక్ష్మిని వివరణ కోరగా ఒకసారి నిధులు వచ్చాయని, వాహనాలకు మరమత్తులు చేయించామని, మరోసారి నిధులే రాలేదని పొంతనలేని సమాధానాలు ఇస్తుండడం పలు అనుమానాలకు తావిస్తోంది. పైగా తాను ఇక్కడి నుండి బదిలీ చేయించుకొని వెళ్ళిపోతున్నానని, 10 రోజులు ఉండండి నేను వెళ్లిపోతున్నాను అంటూ సమాధానం ఇస్తున్నారు. తన రేంజికి ఉన్నతాధికారులు నిధులు మంజూరు చేయ్యలేదని, కారణం తన రేంజ్‌ను మార్చేస్తున్నారని చెబుతున్నారు.

యాంటీ పోచింగ్ స్వ్కాడ్ నిర్వహణకు జిల్లా అటవీశాఖ ఉన్నతాదికారులు నిధుల మంజూరు చేస్తుంటారు. అయితే ఆ నిధులను సక్రమంగా వినియోగించి తమకు కేటాయింపబడిన విధులను నిర్వర్తించడానికి ఉపయోగించాల్సి ఉంటుంది. కాని అటవీశాఖ యాంటీ పోచింగ్ స్వ్కాడ్‌లో నిధులు దారి మళ్ళినట్టుగా వస్తున్న ఆరోపణలపై ఉన్నతాధికారులు విచారణ చేపడితే నిజానిజాలు వెలుగులోకి వస్తాయి. విధులకు వినియోగించే వాహనాలు చాలా దారుణంగా తయారయ్యాయి. జీపుకు టేపు అతుకులతో దర్శనమిస్తుంటే మరోవైపు జీపులోపలి సీట్లు భాగం కనీసం సిబ్బంది కూర్చోడానికి వీలులేకుండా చిరిగిపోయి ఉన్నాయి. మరో వాహనం టవేరా ఈ వాహనానికి మరమత్తులు చేయించామని, ఎందుకో స్టార్ట్ అవ్వడం లేదంటున్నారు. అయితే వాహనాల దుస్థితి ఈ విదంగా ఉంటే ఈ వాహనాలకు మరమత్తులు చేయించామని, నిధులు దుర్వినియోగం కాలేదని, మా స్వ్కాడ్ విధులు అన్నీ కరెక్ట్‌గా నిర్వహిస్తున్నామని ఎఫ్‌ఆర్‌ఓ చెంచులక్ష్మి చెప్పడం గమనార్హం.

సీజ్ వాహనాలకు ఏదీ ' రక్షణ '

శేషాచలం అడవుల నుండి ఎర్రచందనం అక్రమరవాణాకు పాల్పడుతున్న వారి నుండి ఎంతో సాహసంతో స్మగ్లర్లను అడ్డగించి విలువైన ఎర్రచందనంను కాపాడి ఆయా ఘటనల్లో సీజ్ చేయబడిన వాహనాలకు రక్షణ కరువైంది. తిరుపతి జిల్లా అటవీశాఖాధికారి కార్యాలయ ఆవరణను పరిశీలిస్తే వాస్తవమేనని తెలుస్తోంది. తిరుపతి జిల్లా అటవీశాఖ అధికారి కార్యాలయ ఆవరణ ప్రదేశం మందు బాబులకు అడ్డాగా మారింది. ఎక్కడబడితే అక్కడ మందుసీసాలు ఉంటాయి. ఇటీవలే టాస్క్‌ఫోర్స్ కార్యాలయ ఆవరణ అటవీ ప్రదేశంలో ఎవరో గుర్తు తెలీయని వ్యక్తులు మంటలు రాజేశారని అధికారులే చెప్పిన పరిస్థితులు ఉన్నాయి. ఇకనైనా అటవీశాఖ అధికారులు సీజ్ వాహనాల ప్రదేశంతో పాటు కార్యాలయ ఆవరణలో ఏమి జరుగుతోంది అన్నదానిపై నిఘా ఉంచాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. అధికారులు ఏమాత్రం స్పదింస్తారో వేచిచూడాలి.

శ్రీసిటీలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

తిరుపతి సిటి : స్విమ్స్ బ్లడ్‌బ్యాంక్ ఆధ్వర్యంలో శ్రీసిటీలో స్వచ్ఛంద రక్తదాన శిబిరాన్ని విజయవంతంగా మంగళవారం నిర్వహించారు. సత్యవేడు ఐఎంఐ, సిసిఐ క్రిటికల్ ఇంజినీరింగ్, శ్రీసిటీలో ఈ క్యాంపు నిర్వహించినట్లు మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలిపారు. శ్రీసిటీ ఎగ్జిక్యూటివ్ అడ్మిన్ సుధారాణి పర్వతరెడ్డి అభ్యర్థన మేరకు ఈ శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సురేష్‌బాబు, రవికాంత్, నర్సింగ్ సిబ్బంది కె.రమాదేవి, చంద్రకళ పాల్గొన్నారు.



ఈఏపిసెట్‌లో 'అమరావతి' సంచలనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విడుదల చేసిన ఈఏపిసెట్ (ఇంజినీరింగ్) 2024 ఫలితాలలో తిరుపతిలోని అమరావతి ఐఐటి అకాడమీ విద్యార్థులు అత్యుత్తమ ఫలితాలతో సంచలనం సష్టించారని ఆ సంస్థ చైర్మన్ బీవీ కష్ణారెడ్డి, వైస్ చైర్మన్ పార్ధివ్ రెడ్డి తెలిపారు. ఆ సంస్థ ప్రాంగణంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ యంపిసి. విభాగం రాష్ట్ర స్థాయిలో షేక్ హాషిఫా 528వ ర్యాంకు, జి. నిశ్చల్ 613 ర్యాంక్, కె. ప్రేమజా 819 ర్యాంక్, టి. మణిదీప్ రెడ్డి 886 ర్యాంక్లు సాధించారు. రాష్ట్రస్థాయిలో 1000 లోపు 4 ర్యాంకులు, 2వేల లోపు 20 ర్యాంకులు, 3వేల లోపు 45 ర్యాంకులు సాధించారని చైర్మన్ తెలిపారు. ఇంత ఉన్నత స్థానం సాధించడం ఎంతో ముదావహం అని, ఈ విజయాలు సాధించడానికి దోహదపడిన అధ్యాపకులకు, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థుల తల్లిదండ్రులకు కతజ్ఞతలు తెలిపారు.


SHAIK HASHIPHA | G. NISCHAL | K. PREMAJA | T. MANIDEEP R

నారాయణ ప్రభంజనం

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

ఏపి ఈఏపిసెట్ విడుదల చేసిన ఇంజనీరింగ్ ఫలితాలలో నారాయణ కళాశాల విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సష్టించారని ఆ విద్యా సంస్థల డిజియం కొండలరావు తెలిపారు. స్థానిక ఎం ఆర్ పల్లి సర్కిల్ లోని ఆ కళాశాల ప్రాంగణంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తమ విద్యార్థులు యం.పి.సి.విభాగంలో పుష్కర్-17, దినేష్ ప్రసాద్- 116, శ్రీ వివస్వత్-141, బి వివేకానంద-172, ప్రకాష్-212, జ్యోష్మిత-227, హితేష్-249, తన్మయ్ క్రిష్ణ-362, సాయి ప్రసన్న-593 వంటి ర్యాంకులతో పాటు మొదటి వెయ్యి లోపు 17మంది, 2వేలలోపు 25మంది, 5వేల లోపు 64మంది, 10వేల లోపు 122మంది ర్యాంకులతో పాటు దాదాపు 3వేల మందికి పైగా అత్యుత్తమ ఇంజనీరింగ్ కళాలలల్లో సీట్లు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కోర్ డీన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు ఫణీంద్రచౌదరి, విజయ్ కుమార్, శ్రీనివాసరావు, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, ఎ.జి.యం. గోపీచంద్ అభినందించారు.



ఏపీ ఉన్నత విద్యామండలి ఛైర్మన్ అక్రమాలపై విచారణ జరిపించాలి

ప్రజాశక్తి - క్యాంపస్ : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్మన్‌గా 2 సార్లు పనిచేసిన ప్రొఫెసర్ కే. హేమచంద్ర రెడ్డి ఉన్నత విద్యా వ్యవస్థను అనేక అవినీతి, అక్రమాలతో భ్రష్టు పట్టించారని అతనిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఎస్వీయులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలు ప్రైవేటు యూనివర్సిటీలుగా మార్చి కొన్ని వేల కోట్ల రూపాయలను అక్రమ మార్గంలో తీసుకున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్‌లో లక్షల మంది ఎంసెట్ విద్యార్థులు పరీక్షలు రాస్తే పరీక్ష ఫలితాలను విడుదల చేయకుండా విద్యార్థులు పక్క రాష్ట్రంలోకి వెళ్లి కళాశాలలో చేరే విధంగా పక్కా ప్రణాళిక తీసుకుని ప్రైవేటు కళాశాలల నుండి లక్షల రూపాయలను కమిషన్ల రూపంలో అక్రమ ఆర్జనకు తెరలేపాడన్నారు. రాష్ట్రంలో విశ్వవిద్యాలయాలు, ప్రైవేట్ డిగ్రీ కళాశాలలలో న్యాక్ పర్యటనల పేరుతో ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్ రామ్మోహన్ రావు స్టార్ హోటల్‌లో బస చేస్తూ మండలి నిధులను లక్షల రూపాయలు దుర్వినియోగం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలోని డిగ్రీ కళాశాలలో, విశ్వవిద్యాలయాలలో నూతన విద్యా విధానం 2020ని తీసుకువచ్చి విద్యార్థులకు ఇంటర్ షిప్ పేరుతో డొల్ల కంపెనీలతో ఎంఓయు చేసుకొని కోట్ల రూపాయల అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. ఉన్నత విద్యా మండలిలో వైసీపీ కార్యకర్తలను ఉద్యోగులుగా నియమించుకోవడం సిగ్గుచేటన్నారు. రాష్ట్రంలో అనేక మంది ప్రొఫెసర్లను వేధింపులకు గురి చేయడం, విశ్వవిద్యాలయాలను రాజకీయ కేంద్రాలుగా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. గత ఐదేళ్లకాలంలో యూనివర్సిటీ ఉపకులపతులుగా తెలంగాణ రాష్ట్రంలోని, ఆంధ్ర రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కళాశాలలో తనకు అనునాయులైన అంచనా వర్గానికి మాత్రమే మేలు చేకూర్చే విధంగా విశ్వ విద్యాలయాల ఉపకులపతులను నియమించ ుకోవడం దారుణమన్నారు. అవినీతి ఆరోపణలు ఉన్న వారిని తనకు అనుకూలంగా ఉన్న వారిని యూజీసీ నిబంధనలకు విరుద్ధంగా విశ్వవిద్యాలయాల్లో ఉపకుల పతులుగా నియమించారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర వ్యాప్తం గా ఈ ఐదేళ్ల కాలంలో దాదాపుగా రూ.200 కోట్ల మేర అవినీతి అక్రమాలకు పాల్పడిన ప్రొఫెసర్ హేమ చంద్ర రెడ్డిపై, ఇతర అధికారుల మీద చట్టపరమైన విచారణ చేపట్టి, వారి పైన క్రిమినల్ కేసులను నమోదు చేసి, ఉన్నత విద్యా మండలిని కాపాడాలని కోరారు. ఇప్పటికే ఆచార్య హేమచంద్ర రెడ్డి పై రాష్ట్ర గవర్నర్ కు ఫిర్యాదు చేశామని, రాష్ట్ర హైకోర్టు రిటైర్డ్ జడ్జితో ఆయనపై కమిటీ వేసి నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, న్యాయబద్ధంగా ఆయనకు కఠినమైన శిక్ష అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్





అన్నదానం చేస్తున్న ఆలయ నిర్వాహకులు

అన్ని దానాల్లోనూ అన్నదానం మిన్న

ప్రజాశక్తి - గూడూరు టౌన్ : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం మిన్న అని వీరభద్రస్వామి ఆలయ నిర్వాహకులు మునిమోహన్ పేర్కొన్నారు. గూడూ రు పట్టణంలోని త్యాగరాజావీధిలో కొలువై ఉన్న శ్రీ కల్యాణ వీరభద్ర స్వామి దేవాలయంలో నిర్వాహ కులు ముని మోహన్ ఆధ్వర్యంలో మంగళవారం పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుమ్మడి సుధాక ర్, ప్రమీలమ్మ, వారి కుమారుడు గుమ్మడి శశిధర్, పూజిత వ్యవహరించారు.



మాట్లాడుతున్న పట్టాభిరెడ్డి

సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ఛైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి- తిరుపతి డెస్క్: పాకాల మండ లం లోని ఊట్లవారి పల్లి సమీపంలో ఆనంద గిరిపై వెలసిన శ్రీవల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పదవికి మహాసముద్రం పట్టాభిరెడ్డి మంగళవారం రాజీనామా చేశారు. తన రాజీనామా పత్రాన్ని ఆలయ కార్య నిర్వహణాధి కారికి అందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్‌గా అవకాశం కల్పించిన చంద్రగిరి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ రెండు సంవత్స రాల పదవీ కాలంలో అభివృద్ధి కార్యక్రమా లకు సహకరించిన వారికి, మీడియా మిత్రులకు ధన్య వాదాలు తెలిపారు.

చెంగాలమ్మకు మొక్కులు తీర్చుకున్న మహిళలు

ప్రజాశక్తి -రామచంద్రాపురం (చంద్రగిరి): చంద్రగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా నాని, చిత్తూరు ఎంపీ దగ్గుమల్ల ప్రసాద్‌రావు విజయంతో చంద్రగిరి మండలం నరశింగాపురం, రెడ్డివారిపల్లికు చెందిన మహిళలు సూళ్లూరుపేటలోని చెంగాలమ్మ మాతాపరమేశ్వరి ఆలయంలో మొక్కులు తీర్చుకున్నారు. సార్వత్రిక ఎన్నికల సందర్భంగా ఎన్నికలకు ముందు నరశింగాపురం రెడ్డివారిపల్లికు చెందిన మహిళలంతా సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ మాత పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకుని ఎన్డీఏ కూటమి విజయం సాధించాలని నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని చంద్రగిరిలో పులివర్తి నాని చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా దగ్గుమల్ల ప్రసాదరావు గెలుపొందాలని కోరుకున్నారు. కోరికలు ఫలించి కేంద్రంలో, రాష్ట్రంలోనూ ఎన్డీఏ కూటమి విజయం సాధించటం, చంద్రగిరి శాసనసభ్యులుగా పులివర్తి నాని, చిత్తూరు పార్లమెంటు సభ్యులుగా దగ్గుమల్ల ప్రసాదరావు గెలుపొందటంతో వారు మొక్కులు తీర్చుకున్నారు. చెంగాలమ్మ మాతా పరమేశ్వరి ఆలయం చేరుకున్న మహిళలకు రెడ్డివారిపల్లి మాజీ సర్పంచ్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్, టిడిపి రాష్ట్ర రైతు నాయకుడైన శివ కోటీశ్వర్ రెడ్డి వారికి సాదరంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం ఏర్పాట్లు చేయించి తీర్థప్రసాదాలు అందించారు. తన సొంత పంచాయతీ పక్క పంచాయతీల నుండి వచ్చిన మహిళలను ఆయన సంప్రదాయబద్ధంగా రవిక, పసుపు, కుంకుమలతో సారె అందించి పంపారు. ఈ కార్యక్రమంలో సుబ్రహ్మణ్యం యాదవ్, మహిళలు పాల్గొన్నారు.



మహిళలకు సారె పంచుతున్న టిడిపి రైతు సంఘం నాయకుడు శివకోటీశ్వర్‌రెడ్డి

ప్రజా ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు శిక్షణ

ప్రజాశక్తి -తిరుపతి డెస్క్: కెవిబిపురం మండలంలోని పాతపాలెం, రాయపేడు, సదాశివపురం, కొండల్లో ఆధారం, ఒకతూర్, గోపాలకృష్ణపురం, మఠం , రాగిగుంట, మర్రిగుంట ఎస్‌టి కాలనీలో చదువుతున్న విద్యార్థులకు ప్రజ ప్రగతి ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పిపిటి మండల కోఆర్డినేటర్ వేణుగోపాల్,చంద్రశేఖర్ మాట్లాడుతూ జీరో నుండి 17 సంవత్సరాల లోపు పిల్లలు ప్రతి ఒక్కరూ 13 తేదీ పాఠశాలకు వెళ్లి బాగా చదువుకోవాలని, ప్రతి ఆడబిడ్డ చదువుకుంటే ఆ ఇంటికి వెలుగు వస్తుందని తెలిపారు. నేటి బాలలే రేపటి పౌరులు అనే నినాదంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం చిన్నారుల తల్లిదండ్రులకు చిన్నపిల్లలను పనికి పంపించడం, బాల్య వివాహాలు చేయడం చట్టరీత్యా నేరమని చిన్నారుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, విద్యార్థుల తల్లిదండ్రులు, పిపిటి సిబ్బంది ఈశ్వరయ్య, గంగయ్య పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రజా ప్రగతి ట్రస్ట్ ప్రతినిధులు

ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన బస్సులు



ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారోత్సవానికి తరలిన టిడిపి కార్యకర్తలు

ప్రజాశక్తి - పుత్తూరు టౌన్ : రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి వర్గం ప్రమాణ స్వీకారోత్సవానికి పుత్తూరు పట్టణ టిడిపి పట్టణ కార్యదర్శులు గాలి జీవరత్నం నాయుడు, పుత్తూరు రూరల్ పార్టీ అధ్యక్షులు రవికుమార్, ప్రధాన కార్యదర్శి బాలాజీ, ఆధ్వర్యంలో ఆర్‌టిసి బస్సులలో అమరావతికి బయలు దేరారు. వాటి కోసం పార్టీ అధ్యక్షులు జెండా ఊపి ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి అధికారం లోకి రావడం ఎంతో సంతోషంగా ఉందని అరాచకపాల నుంచి విముక్తి వచ్చిందని ఆనంద వ్యక్తం చేశారు.

బుచ్చినాయుడు కండ్రిగ: బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని ఎంపీడీవో ఆఫీసు నుండి బస్సు బయలు దేరి నట్లు ఎంపీడీవో త్రివిక్రమ రావు , టిడిపి అధ్యక్షుడు సుధాకర్ నాయుడు తెలిపారు. చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణ స్వీకారోత్సవాన్ని ప్రత్యక్షంగా తిలకించడానికి సత్యవేడు నియో జక వర్గం నుంచి నాలుగు ఆర్టీసీ బస్సులను ఏర్పాటు చేశా మని స్థానిక తహశీల్దారు మహమ్మద్ అలీ ఖాన్, ఎంపీడీవో త్రివిక్రమ రావు పేర్కొన్నారు. జూన్ 12వ తేదీ విజయవాడ కేసరపల్లిలో ఏర్పాటు చేసిన వేదికపై ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవీ ప్రమాణం చేయనున్నారని తెలిపారు. నియోజకవర్గంలో సత్యవేడు ఎంపీడీవో ఆఫీస్ నుంచి ఒక బస్సు, బుచ్చినాయుడు కండ్రిక, వరదయ్యపాలెం నుంచి ఒక బస్సు, పిచ్చాటూరు, నాగలాపురం నుంచి ఒక బస్సు, కెవిబి పురం నుంచి ఒక బస్సు జూన్ 11వ తేదీన(నేడు) సాయంత్రం 6 గంటలకు ఆయా ఎంపీడీవో కార్యాలయం నుంచి విజయవాడకు బస్సులు బయలుదేరు తాయని తహశీల్దారు మహమ్మద్ అలీ ఖాన్ వివరించారు. ప్రమాణ స్వీకార మహో త్సవానికి వెళ్లే వారికి ఎంట్రన్స్ పాసులతోపాటు భోజనానికి కొంత సొమ్ము ఇస్తారన్నారు. దీంతో పాటు ప్రతి బస్సులోను సంబంధిత పంచాయతీ సెక్రెటరీ లేదా విఆర్ఓ ఉంటారన్నారు. ఆసక్తి ఉన్న వారందరూ ముఖ్యమంత్రి చంద్రబాబు పదవి ప్రమాణ స్వీకార మహోత్సవానికి వెళ్ల వచ్చని తెలిపారు.

వెంకటగిరి రూరల్ : తిరుపతి జిల్లా వెంకటగిరి నియోజకవర్గంలో నుండి సీఎం ప్రమాణ స్వీకారానికి బస్సులు బయలుదేరాయి. బుధవారం 11 గంటలకి చంద్రబాబు నాయుడు రాష్ట్రానికి రెండవసారి ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా వెంకటగిరి నియోజకవర్గంలో టిడిపి నాయకులు నాలుగు ఆర్టీసీ బస్సులలో బయలుదేరారు. ఒక్కొక్క బస్సులో 50 మంది ఇన్‌ఛార్జిలుగా వెలుగు సిబ్బంది, టిడిపి నాయకులు ఉన్నారు. ఎమ్మార్వో, ఎంపీడీవో ఆధ్వర్యంలో బస్సులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు చంద్రమౌళి రెడ్డి, తిరుపతి పార్లమెంటల్ సభ్యులు పులుకులు రాజేశ్వర రావు పాల్గొన్నారు.





మా పరిస్థితేంటి?

రాజీనామా చేసిన వాలంటీర్లు అయోమయం

ప్రజాశక్తి - సత్యవేడు: ఏపీలో ఎన్నికల ముందు రాజీనామా చేసిన వాలంటీర్ల పరిస్థితి ప్రస్తుతం రెంటికీ చెడ్డ రేవడిలా తయారైంది. అభ్యర్థుల తరపున ప్రచారం చేసేందుకు రాష్ట్ర వ్యాప్తంగా 1,08,273 మంది రాజీనామా చేశారు. కొంత మంది వాలంటీర్లు స్వచ్ఛందంగా రాజీనామా చేశారు. మరి కొందరు స్థానిక నాయకుల ప్రోద్బలం వల్లే రాజీనామా చేశారని స్థానిక విశ్లేషకుల అంచనా వేస్తున్నారు. మళ్లీ వైసిపి అధికారంలోకి రాక పోవడంతో వారి పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. వాలంటీర్లకు నెలకు రూ.10 వేల జీతం ఇస్తామని ప్రచారంలో చంద్రబాబు హామీ ఇచ్చిన సందర్భంగా రాజీనామా చేసిన వాలంటీర్ల విషయంలో కొత్తగా ఏర్పడనున్న ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో వేచి చూడాలి.

ఘోషా ఆస్పత్రికి గత వైభవం వచ్చేనా?

- పాలకుల నిర్లక్ష్యం.. - శిథిలావస్థకు చేరుకున్న వైనం - విలువైన వస్తు సామగ్రి నిరుపయోగం

ప్రజాశక్తి-వెంకటగిరి: వెంకటగిరి నడిబొడ్డున ఉన్న ఘోషాస్పత్రి నిర్లక్ష్యానికి గురైంది. ఎనిమిది ఎకరాల విస్తీర్ణంలో ఉన్న ఈ ప్రసూతి ఆస్పత్రిని పాలకుల నిర్లక్ష్యానికి గురి చేయడంతోనే ఈ దుస్థితి ఏర్పడింది. 1920 సంవత్సరంలో మహారాణి రత్నమ్మ చేతుల మీదుగా బ్రిటీష్ ప్రభుత్వ పాలనలోనే ఈ ఆస్పత్రిని ప్రారంభించారు. వెంకటగిరి రాజాల సంస్థానంలో ఏర్పడిన ఏకైక ప్రసూతి వైద్యశాలగా గుర్తింపు వుంది. సామాన్యుడి నుండి సంపన్నుడి వరకు ఎంతో మందికి పురుడు పోసిన ప్రసూతి వైద్యశాల నేటి ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా పేద ప్రజలకు ప్రసూతి సేవలు దూరమయ్యాయి. జిల్లాలోని ఐదు తాలూకాలతో పాటు సరిహద్దునే వున్న ఉమ్మడి చిత్తూరు జిల్లా ప్రజలకు కూడా ఈ ఆస్పత్రి వైద్యులు సేవలందించిన ఘనత ఆసుపత్రికే దక్కింది. ఆసుపత్రి నేడు శిథిలావస్థకు చేరుకుంది. 2008లో ప్రభుత్వ నిధులతో మరో భవనాన్ని ఈప్రాంగణంలో నిర్మించిన ఆసుపత్రి సేవలను కోనేళ్ల క్రితం నిలిపివేశారు. ఆసుపత్రిని తీసివేసేందుకు ప్రణాళిక రచించడంతో సేవలు నిలిపివేశారని ప్రచారం సాగుతోంది. స్థానిక ప్రజా ప్రతినిధులు కోట్లాది విలువైన ఈ స్థలాన్ని కబ్జాచేసేందుకే మూత వేశారా? అనే అనుమానాలు పట్టణంలో బలంగా వినిపిస్తున్నాయి. పురపాలక సంఘం వారు ఏకంగా వ్యాపార సముదాయం కడుదామని తీర్మానం చేయడం కూడా ఇందులో భాగమేనని పలువురు అభిప్రాయ పడు తున్నారు. వైద్యసేవలకు వినియోగించాల్సిన ఆస్పత్రి స్థలా న్ని వ్యాపార సముదాయానికి మార్చడమేమిటని సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఈ స్థలాన్ని దానం చేసిన వెంకటగిరి రాజాలు హైకోర్టుకు వెళ్లి పురపాలక సంఘం వ్యాపార సముదాయం కోసం చేసిన తీర్మానాన్ని నిలుపుదల చేశారు. రాజాలు హైకోర్టుకు వెళ్లడంతో ప్రసూతి ఆసుపత్రిని కాస్తా బంగారుపేట పిహెచ్‌సి పేరు మార్చి తిరిగి యథాస్థానంలోకి తీసు కొచ్చారు. ఈ భవనంలో అధునాతన ఉచిత కంటికి వైద్య పరి కరాలు, విలువైన వస్తుసామగ్రి నిరుపయోగంగా మారిపోయాయి. లక్షలాది రూపాయలతో నిర్మించిన ఆస్పత్రి భవనాన్ని ఉపయోగంలోకి తీసుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉంది. 2008లో నిర్మించిన నూతన భవన గోడలకు చెట్లు మొలచి గోడలు బీటలు వారుతున్నాయి. ఆసుపత్రిని సక్రమంగా నిర్వహించక పోవడంతో భవనాలకు ఉన్న అద్దాలను ఆకతాయిలు పగల గొట్టారు. నడి బొడ్డున ఉండే ఈ విలువైన స్థలం ప్రస్తుతం అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. వివిధ పనులపై వచ్చే ప్రజలు బహిర్భూమికి వాడుతుండడంతో ఆసుపత్రి భవనాలు, ప్రాంగణం అధ్వాన స్థితికి చేరుకున్నాయి. ఇకనైనా ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులు స్పందించాల్సి వుంది.

సింగిల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి రాజీనామా

- పాలకమండలి సభ్యుల రాజీనామా
- బ్యాంకు అధికారులకు సమర్పణ

ప్రజాశక్తి -రామచంద్రాపురం(చంద్రగిరి): చంద్రగిరి మండలం నరసింగాపురం సింగల్ విండో ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి, పాలకమండలి సభ్యులు ఈశ్వర్ రెడ్డి, మురగారెడ్డి మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాలను బ్యాంక్ ఇన్‌ఛార్జి అధికారి భాస్కర్ రెడ్డికి అందించారు. 2013 నుంచి నరసింగాపురం సింగల్ విండో ఛైర్మన్‌గా మల్లం చంద్రమౌళి రెడ్డి కుటుంబ సభ్యులు పరిపాలన కొనసాగించారు. నరిశింగాపురం సింగల్ విండో ను 2013 నుంచి దాదాపు 11 సంవత్సరాలు మల్లం చంద్రమౌళి రెడ్డి అభివృద్ధి పథంలో నడిపారు. రైతులకు విరివిగా రుణాలు ఇచ్చి బ్యాంకు ఆదాయానికి తోడ్పడ్డారు. ఇండియన్ బ్యాంకు అప్పు తీర్చడమే కాక బ్యాంకుకు ఎన్నో ఆస్తులను సమకూర్చారు. చంద్రగిరిలో అద్దె భవనంలో ఉన్న సింగల్ విండో బ్యాంకును శాశ్వత భవనం ఏర్పాటు చేయడం మల్లం చంద్రమౌళి రెడ్డి ఘనతగా చెప్పుకోవచ్చు. తహశీల్దారు కార్యాలయ ఆవరణలో కోట్లాది రూపాయల విలువచేసే కార్యాలయాన్ని నిర్మించి, పలు షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పాటు చేసి అద్దెకిస్తూ సింగల్ విండో బ్యాంకుకు శాశ్వత ఆదాయం వచ్చేలా చర్యలు తీసుకున్నారు. ఎంతో ఉన్నత స్థానంలో సింగల్ విండో బ్యాంకును నిలిపి ఆదాయ వనరులను సమకూర్చిన మల్లం చంద్రమౌళి రెడ్డి, 2024 సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడంతో తన పదవికి రాజీనామా చేశారు. బ్యాంకుకు 11 సంవత్స రాలుగా చంద్రమౌళి రెడ్డి చేసిన సేవలు ఎనలేనివని బ్యాంకు అధికారులు కొనియాడారు. సింగల్ విండో



అధికారులకు రాజీనామా పత్రాన్ని అందజేస్తున్న ఛైర్మన్ చంద్రమౌళి రెడ్డి

బ్యాంకు ఛైర్మన్ మల్లం చంద్రమౌళి రెడ్డి బ్యాంకును లాభాల బాటలో నడిపేందుకు ఎంతో కష్టపడ్డారు. గ్రామ గ్రామంలో తిరిగి సింగిల్ విండో బ్యాంకు విశిష్టతను తెలిపి రైతులకు రుణాలు అందజేసి, రుణాలను తిరిగి బ్యాంకుకు కట్టించడంలో విశేష కృషి చేశారు. వ్యాపారులకు సైతం విరివిగా రుణాలు ఇచ్చి వారిని నుంచి రికవరీని విలైనంత త్వరితగతిన చేయించారు. వైసిపి అధికారంలో ఉన్న ఐదు సంవత్సరాలు బ్యాంకు ఎన్నో లాభాలతో ముందుకు సాగిందని, టిడిపి అధికారంలోకి రావడంతో రానున్న పాలకమండలి సైతం బ్యాంకుకు లాభాలు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. రాజీనామా పత్రాలు ఆమోదించాలని అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా బ్యాంక్ అధికారులు ఆయనను అభినందించారు. దాదాపు 11 సంవత్సరాల పాటు సిబ్బందికి, బ్యాంకు అభివృద్ధికి సహకరించి ఎనలేని సేవలు చేశారని కొనియాడారు.

టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

- టిడిపి నాయకులు కర్లపూడి రాంబాబు

ప్రజాశక్తి -కోట : టిడిపి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని కర్లపూడి పంచాయతీకి చెందిన సీనియర్ టిడిపి నాయకులు కర్లపూడి రాంబాబు, టిడిపి యువ నాయకులు మాణికల కార్తీక్ అన్నారు. మంగళవారం వారు విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో ప్రజలందరూ సుభిక్షంగా ఉంటారన్నారు. నూతనంగా ప్రమాణం స్వీకారం చేయబోతున్న మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర



పరిపాలన చేయడంలో మంచి ప్రావీణ్యత కలిగిన వారని గుర్తు చేశారు. నారా చంద్ర బాబు నాయుడు లాంటి వారు నాయకులుగా ఉంటే రాష్ట్ర పరిపాల సక్రమంగా సాగు తుందని ప్రజలు నమ్మా రన్నారు. గూడూరు నియోజకవర్గ శాసన సభ్యులు పాశం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో గూడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తారని తెలిపారు. అందువల్లే 2024 ఎన్నికల్లో ప్రజలందరూ టిడిపి ప్రభుత్వాన్ని ఎంచుకున్నారని గుర్తు చేశారు. పాశం సునీల్ నిరంతరం ప్రజలకు అందు బాటులో ఉన్నందువల్లే ఎమ్మెల్యేగా గెలిపించుకున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రజల కోరికలను వమ్ము కాకుండా సక్రమమైన సుపరిపాలనను నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ సారథ్యంలో సునీల్ కుమార్ ఆధ్వర్యంలో తీసుకొస్తారని గుర్తు చేశారు.

పేగలవారిపల్లెను సందర్శించిన డీఎంహెచ్‌వో బృందం

ప్రజాశక్తి-సోమల: సోమల మండలం తమ్మినాయునిపల్లి పంచాయతీ పేగలవారిపల్లె గ్రామంలో మూడు రోజులుగా పలువురు గ్రామస్తులు వాంతులు విరేచనాలతో ఇబ్బంది పడుతున్నారు. దీనికి సంబంధించి ప్రజాశక్తిలో వార్త సోమవారం ప్రచురితం కావడంపై అధికారులు స్పందించారు. డీఎంహెచ్‌వో కార్యాలయ సిబ్బంది మంగళ వారం గ్రామాన్ని సందర్శించి ప్రజలకు పలు సలహాలు, సూచనలను ఇచ్చారు. మూడు రోజులుగా గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన కొందరికి మరొక కుటుంబానికి చెందిన కొందరికి వాంతులు విరేచనాలు రావడంతో ఒకరిద్దరూ మెరుగైన వైద్యం కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లి వైద్యం పొందుతున్నారు. మిగిలిన వారికి కందూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్య సిబ్బంది గ్రామంలోనే శిబిరాన్ని ఏర్పాటు చేసి సేవలందిస్తున్నారు. నాలుగు రోజులుగా ప్రజలకు మందులు మాత్రలను అందజేస్తూ నిత్యం పర్యవేక్షిస్తూ వస్తున్నారు. ఈ క్రమంలో మంగళవారం డీఎంహెచ్‌వో కార్యాలయానికి చెందిన సిహెచ్‌ఓ జయంతి, ఎంపిహెచ్‌వో మోహన్ శెట్టి పేగలవారిపల్లెను సందర్శించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీరు ఏ విధంగా అందుతుందని పరిశీలించారు. అనంతరం తాగు నీటిని శాంపిల్స్ తీసుకుని పరీక్షల కోసం పంపనున్నట్లు తెలిపారు. స్థానిక పంచాయతీ కార్యదర్శి నాగభూషణం గ్రామంలో మిలాథిన్ మందును స్ప్రే చేయించారు. తాగునీటిని కాచి చల్లార్చి తాగాలని, బయట ప్రాంతాల నుంచి తెచ్చుకున్న ఆహారాన్ని, మాంసాన్ని తినకూడదని కొద్ది రోజులు వైద్యుల సలహాల మేరకే గ్రామస్తులు ఆహార నియమాలు పాటించాలని జిల్లా అధికారులు గ్రామస్తులకు సూచించారు.

అక్రమ మద్యం ధ్వంసం

ప్రజాశక్తి- గంగవరం: గంగవరం పోలీసు స్టేషన్ పరిధిలో 45 పాత కేసులలో పట్టుబడిన అక్రమ మద్యంను జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఎన్‌ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ వి. శ్రీధర్ రావు ఆధ్వర్యంలో ఇద్దరు విఆర్‌ఓ సమక్షంలో ధ్వంసం చేసినట్లు సిఐ చిన్న గోవిందు విలేకరుల సమావేశంలో తెలిపారు. సుమారు 25,66,990 రూపాయల విలువ గల 3667 లీటర్ల అక్రమ మద్యంను మంగళవారం కుర్నిపల్లి రోడ్డులో కౌండిన్య నది దగ్గరలో నాశనం చేయడం జరిగిందన్నారు.

డీలర్ మృతికి నివాళి

ప్రజాశక్తి- వెదురుకుప్పం: వెదురుకుప్పం గ్రామానికి చెందిన డీలర్ కె.షణ్ముగం రెడ్డి (41) మంగళవారం అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలుసుకున్న మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మృతదేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

అన్న క్యాంటీన్‌కి మోక్షం

ప్రజాశక్తి-పలమనేరు: పలమనేరు బస్టాండ్ పార్కు సమీపంలో గతంలో ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ ఐదే ళ్లుగా మూతపడింది. బుధవారం చంద్రబాబు ప్రమా ణస్వీకారం చేపడుతున్న శు భసందర్భంగా మంగళవారం మున్సిపల్ సిబ్బంది అన్నా క్యాంటీన్ పరిసరాలను శుభ్రం చేశారు. దీంతో మళ్లీ అన్నా క్యాంటీన్ పునఃప్రారంభమవుతుందని ప్రజలు విశ్వసిస్తున్నారు.

ఎమ్మెల్యే థామస్‌ను కలిసిన నేతలు

ప్రజాశక్తి-వెదురుకుప్పం: టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఎమ్మెల్యేలు ఇప్పటికే విజయవాడ చేరుకున్నారు. వెదురుకుప్పం టీడీపీ నేతలు జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్‌ను మంగళవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో మోహన్‌మురళి, సుధాకర్ రెడ్డి, గంగయ్య, బి.యం.రవి, సుధకర్, చెంగలపందురెడ్డి, డిల్లీ, హనుమంతురెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

సీఎం ప్రమాణ స్వీకారం తిలకించేందుకు ఏర్పాట్లు

గంగవరం: స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో నేడు ఎన్.చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న సందర్భంగా మండల ప్రజా పరిషత్ కార్యాలయపు సమావేశ మందిరంలో ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి వీక్షించుటకు ఏర్పాట్లు చేసినట్లు ఎంపీడీవో మధుసూదన రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మండలంలోని ప్రజా ప్రతినిధులు, అధికారులు, ప్రజలు పాల్గొని ఈకార్యక్రమాన్ని తప్పక వీక్షించాల్సిందిగా కోరారు.

మార్కెట్ ఛైర్మన్ రాజీనామా

ప్రజాశక్తి-సోమల: సోమల మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవికి అరుణమ్మ మంగళవారం రాజీనామా చేశారు. రాజీనామా పత్రాన్ని సెక్రటరీ సరళ కుమారికి అందజేశారు. ఈ సందర్భంగా అరుణమ్మ మాట్లాడుతూ పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఆదేశాలతో తన పదవికి రాజీనామా చేసినట్లు తెలిపారు. గతంలో రెండు సంవత్సరాలు, ప్రస్తుతం ఒకటిన్నర సంవత్సరం మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించినట్లు తెలిపారు. కాగా అరుణమ్మ భర్త మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ తాను రెండు పర్యాయాలు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా బాధ్యతలు నిర్వర్తించానని తెలిపారు.

మొక్కు తీర్చుకున్నా: సర్పంచ్

ప్రజాశక్తి-గంగవరం: చంద్రబాబు సీఎం అయితే కోనేటిరాయ స్వామి ఆలయంలో మోకాళ్లపై ప్రదక్షిణ చేస్తానన్న మొక్కు తీర్చుకున్నట్లు కీపట్ల సర్పంచ్ చంద్రబాబు తెలిపారు. మంగళవారం ఆలయం చుట్టూ మోకాళ్లపై ప్రదక్షిణ చేశారు. టీడీపీ విజయం సాధించడం తనకు ఎంతో సంతోషా నిచ్చిందన్నారు. అనంతరం ఆలయం వద్ద 101కొబ్బరికాయలు కొట్టారు. ప్రత్యేక పూజలనంతరం ఆలయం వద్ద అన్నదానం చేపట్టారు.

టీటీడీ ఎంప్లాయిస్ బ్యాంకు అధ్యక్షులుగా వాసు



ప్రజాశక్తి-తిరుపతి(మంగళం)

టీటీడి ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బ్యాంకు అధ్యక్షుడిగా అడసలపల్లి వాసు ఎన్నికయ్యారు. ఈ మేరకు మంగళవారం టిటిడి పరిపాలన భవనంలోని ఎంప్లాయిస్ కో-ఆపరేటివ్ బ్యాంకులో వాసును ఏకగ్రీవంగా డైరెక్టర్లు ఎన్నుకున్నారు. 2019 సెప్టెంబర్‌లో టిటిడి ఎంప్లాయిస్ కోపరేటివ్ బ్యాంకు ఎన్నికలు జరిగాయి. ఎన్నికలలో అడసలపల్లి వాసుతోపాటు ముని వెంకటరెడ్డి, హేమలత, చీర్ల కిరణ్, వెంకటేశం, గుణశేఖర్, శివకుమార్ మొత్తం ఏడు మంది డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. ఈ ఏడు మంది డైరెక్టర్లలో ఒకరికొకరు పరస్పర అంగీకారంతో ఒకటిన్నర సంవత్సరం పాటు అధ్యక్షులుగా కొనసాగేలా తీర్మానం చేసుకున్నారు. అందులో భాగంగా అధ్యక్షులుగా మునివెంకటరెడ్డి, రెండవసారి అధ్యక్షులుగా హేమలత, మూడోసారి అధ్యక్షులుగా చీర్లకిరణ్‌లు ఉద్యోగులకు సేవలు అందించారని ఉద్యోగులు తెలిపారు. ప్రస్తుతం చీర్ల కిరణ్ పదవి కాలం పూర్తి కావడంతో ఉపాధ్యక్షులుగా కొనసాగుతున్న అడసలపల్లి వాసును బ్యాంకు అధ్యక్షులుగా మిగిలిన డైరెక్టర్లు ఎన్నుకున్నారు. ఈ మేరకు ఈనెల 13వ తేదీ గురువారం టిటిడి పరిపాలనంలోని కో-ఆపరేటివ్ బ్యాంకులో వాసు ప్రమాణస్వీకారం చేయనున్నారు.

పోలీస్ సాంకేతిక నిపుణులతో సమీక్ష

ప్రజాశక్తి -తిరుపతి సిటీ

పోలీస్ సాంకేతిక నిపుణులతో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు సమీక్ష సమావేశం నిర్వహించారు. స్థానిక కమాండ్ కంట్రోల్ రూమ్ లోని కంట్రోల్ రూమ్ సిబ్బంది, ఐటీ కోర్ సిబ్బంది, సైబర్ సెల్ సిబ్బందితో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రతి ఒక్కరి పనితీరును సమీక్షించి, అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని సకాలంలో సద్వినియోగపరుచుకుని నేర ఛేదనలో కీలక పాత్ర పోషించాలని దిశ నిర్దేశం చేశారు. ఐటీ కోర్ నిపుణులు తమకు కేటాయించిన పోలీస్ స్టేషన్ల సీసీటీన్స్ ఆపరేటర్లకు నిత్యం అందుబాటులో ఉంటూ, ఏ సమస్య ఎదురైనా తక్షణమే పరిష్కరించి పోలీసుల పనితీరుపై ప్రభావం చూపకుండా అన్ని రకాల ముందు జాగ్రత్త చర్యలు పాటించాలని ఆదేశించారు. సైబర్ క్రైమ్ జరిగిన తర్వాత గోల్డెన్ అవర్స్ (24 గంటలు) లోగా అందిన సైబర్ క్రైమ్ ఫిర్యాదుల పై ప్రత్యేక దష్టి సారించి, అపహరించబడిన నగదు వెంటనే బాధితులకు రిఫండ్ అయ్యేలాగా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి వెంకట్రావు, ఎస్పి డీఎస్పి వెంకటాద్రి, సిఐలు శ్రీనివాసులు కంట్రోల్ రూమ్, అమర్నాథ్ రెడ్డి సోషల్ మీడియా వాచ్, ఆర్ ఐ రమణారెడ్డి వెల్ఫేర్ పాల్గొన్నారు.